క్లుప్తంగా

'కాంగ్రెస్‌తోనే మెరుగైన పాలన'



భీమిని: కాజీపల్లిలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లిరూరల్/కాసిపేట/భీమిని: కాంగ్రెస్ పార్టీతోనే మారుమూల పల్లెల్లో సైతం మెరుగైన పాలన అందుతుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. బెల్లంపల్లి మండలంలోని తాళ్లగురిజాలలో ఓపెన్ జిమ్, పాతబెల్లంపల్లిలో సీసీ రోడ్డు పనులను, సోమగూడెంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణానికి, భీమిని మండలం టేకులపల్లిలో గ్రామ పంచాయతీ భవనానికి, కాజీపల్లి గ్రామంలో బీటీ రోడ్డుకు, కన్నెపల్లిలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి, జన్కాపూర్, వీగాం గ్రామ పంచాయతీల్లో సీసీ రోడ్డు పనులకు మంగళవారం ఆయన భూమిపూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్ర జాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

లక్సెట్టిపేట: మండలంలోని 133కేవీ విద్యుత్ లైన్‌ల మరమ్మతులో భాగంగా 27న బుధవారం ఉదయం 9.30 నుంచి 10.30వరకు విద్యుత్‌లో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ గణేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జన్నారం, దండేపల్లి, లక్సెట్టిపేట మూడు మండలాల ప్రజలు సహకరించాలని కోరారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

కోటపల్లి: మండలంలోని నక్కలపల్లి, బమన్లపల్లి, చమన్‌పల్లి, బద్దెంపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని మంగళవారం మంచిర్యాల డిపో మేనేజర్ జనార్దన్‌కు బీజేపీ మండల అధ్యక్షుడు మంత్రి రామయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వచ్చే నెలలోపు బస్సు ట్రయల్స్ చేసి బస్సు సౌకర్యం కల్పిస్తామని డిపో మేనేజర్ హామీ ఇచ్చినట్లు మండల అధ్యక్షుడు రామయ్య తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు పురుషోత్తం, నాయకులు సురేందర్ పాల్గొన్నారు.

బీసీ ఉద్యోగుల సంఘం కమిటీ ఎన్నిక

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలోని పలు డిపార్టుమెంట్‌లలో సింగరేణి కాలరీస్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీలను ఎన్నుకున్నారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ముస్కె సమ్మయ్య, బరుపటి మారుతి, బద్రి బుచ్చయ్య, వెంగళ కుమారస్వామి పాల్గొని నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఎన్నికైన కమిటీ బీసీ ఉద్యోగుల సంఘం బలోపేతంకు కృషి చేయాలన్నారు. బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, వారి ఐక్యతకు పాటుపడాలన్నారు. ఏరియా స్టోర్స్ నూతన కమిటీ కన్వీనర్‌గా జీబీ సురేశ్, కో కన్వీనర్‌గా నీరటి లక్ష్మయ్య, డిస్పెన్సరీ కన్వీనర్‌గా గడ్డం శ్రీనివాస్, కో కన్వీనర్‌గా కొల్లూరి తిరుపతి, సెక్యూరిటీ డిపార్టుమెంట్ కన్వీనర్‌గా ఎల్పుల కుమారస్వామి, కో కన్వీనర్‌గా కారుకూరి శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు.

రేపు జాబ్‌మేళా

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో గల మిమ్స్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 28న గురువారం ఉదయం 10.30 గంటలకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారి ఎ.రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. హెటిరో ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో జూనియర్ కెమిస్టు, జూనియర్ ఆపరేటర్ ట్రైనీ, ఉద్యోగాల కోసం బీఎస్సీ, బీఏ, బీకాం,, ఎమ్మెస్సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా చదివిన వారికి ఉద్యోగావకాశం కల్పించనున్నట్లు తెలిపారు. మూడు విభాగాల్లో 90పోస్టుల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు అర్హత, ఆసక్తి కలిగిన 18–26 ఏళ్లలోపు పురుష అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

మంచిర్యాలఅర్బన్/కాసిపేట: ఆసిఫాబాద్ కుమరం భీం జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్‌పాయిజన్‌తో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన శైలజ మృతికి కారణమైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి అభినవ్, ఏఐఎస్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నీగౌడ్ డిమాండ్ చేశారు. విద్యార్థిని కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. కాసిపేట మండలంలోని దేవాపూర్‌లో ఆదివాసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థి మృతికి నిరసన తెలిపారు.



మందమర్రిరూరల్: మాట్లాడుతున్న జడ్జి అర్పిత



మందమర్రిరూరల్: ప్రతిజ్ఞ చేయిస్తున్న జీఎం దేవేందర్



మంచిర్యాలటౌన్: బీజేపీ జిల్లా కార్యాలయంలో...



నర్సింగ్ కళాశాల విద్యార్థుల ర్యాలీ



హాజీపూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



బెల్లంపల్లి: ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే వినోద్



లక్సెట్టిపేట: పూలమాల వేస్తున్న నాయకులు

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

- ఊరూరా అంబేద్కర్‌కు నివాళులు
- పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు
- పలుచోట్ల ర్యాలీలు నిర్వహించిన విద్యార్థులు

సాక్షి నెట్‌వర్క్: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతీ పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, విధిగా పాటిస్తూ దేశం యొక్క సమగ్రతను పెంపొందించాలని సూచించారు. రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ప్రతీ భారతీయ పౌరుడికి రక్షణ కల్పిస్తూ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం పెంపొందించడంలో రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యున్నతమైందిగా ఖ్యాతి గడిచిందని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో బెల్లంపల్లిలో ఎమ్మెల్యే గడ్డం వినోద్, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేత, జిల్లా కేంద్రంలో బీసీ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి మనోహర్, సామాజిక న్యాయవేదిక జిల్లా కన్వీనర్ రంగు రాజేశం, మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య, కమిషనర్ మారుతిప్రసాద్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రజనీశ్ జైన్, దుర్గం అశోక్, క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, కమిషనర్ జి.రాజు, దండేపల్లిలో యువజన సంఘం జిల్లా కన్వీనర్ కొల్లూరి రవికుమార్, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాంప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్, మందమర్రిలో జిల్లా జడ్జి అర్పిత, జీఎం ఆఫీస్‌లో ఏరియా జీఎం దేవేందర్, జైపూర్ ఎస్టీపీపీ అడ్మిన్ భవన కార్యాలయంలో ఎస్టీపీపీ జీఎం శ్రీనివాసులు, వోఅండ్ఎం చీఫ్ జెన్‌సింగ్, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి సత్యనారాయణ, సీఎంవోఏ సెక్రెటరీ సంతోశ్, శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో ఇన్‌చార్జీ జీఎం శ్రీనివాస్, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచీ కార్యదర్శి ఎస్కే బాజీసైదా, ఏజీఎం(ఫైనాన్స్) మురళీధర్, డీజీఎం(ఐఈడీ) చిరంజీవులు, సీఎంఓఏఐ ఏరియా ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్, సీనియర్ పీవో కాంతారావు, ఇన్‌చార్జి డీజీఎం (పర్సనల్) రాజేశ్వర్, ఎస్ఈ పర్చేజ్ చంద్రశేఖర్, ఏరియా ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, లా అధికారి ప్రభందిత, ఆర్కే 6 గనిపై మేనేజర్ ఈ తిరుపతి, గని రక్షణాధికారి కాదాసి శ్రీనివాస్, సంక్షేమ అధికారి సురేందర్, డెప్యూటీ మేనేజర్ కొమురయ్య, ఇంజనీర్ ఆర్ మహేశ్, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు సమ్మయ్య, నర్సయ్య, నగేశ్, రాంచందర్, ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చెన్నూర్: నివాళులర్పిస్తున్న దళిత సంఘం నాయకులు



రామకృష్ణాపూర్: నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్, సిబ్బంది



శ్రీరాంపూర్: నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి జీఎం



జన్నారం: ర్యాలీ తీస్తున్న విద్యార్థులు



కోటపల్లి: ఉపాధ్యాయులు, విద్యార్థుల నివాళులు



దండేపల్లి: జూనియర్ కాలేజీలో...



తాండూర్: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది



కాసిపేట: ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీడీవో, అధికారులు



జైపూర్: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



భీమారంలో ప్రతిజ్ఞ చేస్తున్న తహసీల్దార్ సదానందం, సిబ్బంది

గోలేటి వర్క్‌షాప్‌లో 'బాయిబాట'



మాట్లాడుతున్న నాయకులు

తాండూర్: బెల్లంపల్లి ఏరియా గోలేటి వర్క్‌షాప్‌లో మంగళవారం ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో బాయిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ నాయకులు కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం అయ్యేంత వరకు అండగా ఉంటామని, అధైర్యపడొద్దని కార్మికులకు నాయకులు అభయం ఇచ్చారు. అనంతరం సింగరేణి అధికారులతో సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్, కేంద్ర కమిటీ నాయకుడు ప్రకాష్, నాయకులు చంద్రకుమార్, కుమారస్వామి, కోటేశ్వరరావు, శ్రీనివాస్, గట్టయ్య, రవిశంకర్, కర్రె శ్రీనివాస్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ లీకేజీకి మరమ్మతు



మరమ్మతు చేస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

భీమారం: గత నెలరోజుల నుంచి పైప్‌లైన్ నుంచి నీరు లీకేజీ అవుతుండగా 'మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ' అనే శీర్షికన మంగళవారం 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి గ్రామ పంచాయతీ అధికారులు స్పందించారు. నీరు వృథాగా పోకుండా మరమ్మతు చేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేసిన 'సాక్షి'కి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మంచిర్యాలటౌన్: ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేలా చూడాలని కోరుతూ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మంగళవారం టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌కు వినతిపత్రం అందించారు. సీపీఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, 317జీవో బాధితుల సమస్యలను పరిష్కరించి, పీఆర్సీ అమలు చేసేలా చూడాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయించాలని కోరారు.

ప్రజా ప్రభుత్వంలోనే సబ్బండవర్గాలకు న్యాయం

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

జన్నారం: పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, ప్రజా ప్రభుత్వంలో గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మండలంలోని పొన్కల్ గ్రామంలో మంగళవారం నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులు, లోత్ఒర్రె, గోండుగూడా గ్రామంలో నూతన అంగన్‌వాడీ భవనం నిర్మాణ పనులకు, మురిమడుగు గ్రామంలో పౌల్ట్రీ షెడ్లను ప్రారంభించారు. ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే సబ్బండ వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. గత పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్, రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలో నెట్టివేసిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి, ఎంపీడీవో శశికళ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్, సుభాష్‌రెడ్డి, ఇసాక్, శంకరయ్య, మాణిక్యం, ఇందయ్య, లక్ష్మీనారాయణ, కరుణాకర్, ఫసీఉల్లా, సుధీర్‌కుమార్, రమేశ్, ముత్యం రాజన్న, నందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఘనంగా లలితా సహస్రనామ పారాయణం

కోటపల్లి: మండలంలోని పార్‌పల్లి గ్రామంలో కొలువుదీరిన భైరవస్వామి ఆలయంలో మంగళవారం ఏకాదశిని పురస్కరించుకొని మంచిర్యాలకు చెందిన లలిత సహస్రనామ నిలయం 102మంది సభ్యులతో భైరవస్వామి ఆలయంలో లలితాసహస్రనామ పారాయణం చేశారు. మంచిర్యాల, చెన్నూర్, పార్‌పల్లి గ్రామాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. సభ్యులు వోజ్జల రజిత, రంజిత్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.



భైరవస్వామి ఆలయంలో పారాయణం చేస్తున్న మహిళలు

అభివృద్ధి పనులకు భూమిపూజ



భీమారం: దాంపూర్‌లో సీసీ రోడ్డుకు భూమిపూజ

భీమారం/తాండూర్/దండేపల్లి/వేమనపల్లి/చెన్నూర్/లక్సెట్టిపేట/మంచిర్యాలరూరల్(హాజీపూర్): ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా పలు అభివృద్ధి పనులకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు శంకుస్థాపన చేశారు. భీమారం మండలం దాంపూర్‌లో సీసీ రోడ్డు పనులకు ప్రత్యేక అధికారి నాగశిల్ప, జిల్లా కాంగ్రెస్ నాయకులు పొడేటి రవి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తపల్లి మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. తాండూర్ మండలం చౌటపల్లిలో అంగన్‌వాడీ కేంద్రానికి, తాండూర్ గ్రామపంచాయతీలో సీసీ రోడ్డు నిర్మాణానికి, కొత్త గుడిసెల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు కాంపౌండ్‌వాల్, నర్సాపూర్ గ్రామపంచాయతీలో జీపీ భవవ నిర్మాణానికి భూమిపూజ చేశారు. హాజీపూర్ మండలం గుడిపేటలో సాంస్కృతిక సారధి కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వేమనపల్లి మండలంలోని కేతన్‌పల్లి, నీల్వాయి గ్రామపంచాయతీల్లో మాజీ జెడ్పీటీసీ సంతోష్ కుమార్ పశువుల షెడ్ల నిర్మాణం, డీసీఎంఎస్ వద్ద కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. చెన్నూర్ మున్సిపాలిటీలోని 1వ వార్డు పరిధిలో సిమెంట్ రోడ్డు పనులను కౌన్సిలర్ పోగుల సతీశ్ ప్రారంభించారు. లక్సెట్టిపేట మండలం ఎల్లారం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్‌చంద్ భూమిపూజ చేశారు.

నేరాల కట్టడికి సమష్టిగా పనిచేయాలి

- రామగుండం సీపీ శ్రీనివాసులు
- జైపూర్ అసిస్టెంట్ కమిషనరేట్ కార్యాలయం తనిఖీ

జైపూర్: అసిస్టెంట్ కమిషనరేట్ కార్యాలయం డివిజన్లో పోలీస్ అధికారులు నేరాల కట్టడికి సమష్టిగా, సమన్వయంతో పనిచేయాలని, చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితిల్లో వదలొద్దని రామగుండం సీపీ శ్రీనివాసులు తెలిపారు. జైపూర్ అసిస్టెంట్ కమిషనరేట్ కార్యాలయాన్ని మంగళవారం సాయంత్రం వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన సందర్శించారు. సబ్ డివిజన్ కేసులకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. ఏసీపీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చేపడుతున్న దర్యాప్తు, జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీశారు. గ్రేవ్ కేసుల్లో నింధితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరు, పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసుల, ఇతర గ్రేవ్‌కేసుల వివరాలను ఏసీపీ వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. అనంతరం సబ్ డివిజన్ పరిధిలో గల అధికారులతో సమావేశం నిర్వహించారు. జైపూర్ సబ్‌డివిజన్ పరిధిలో మావోయిస్టు ప్రభావిత గ్రామాలే మహారాష్ట్ర సరిహద్దు ఉన్నాయని, ఎప్పటికప్పుడూ అప్రమత్తంగా ఉంటూ నిఘా పెట్టి సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. ఏరియా డామినేషన్‌లు, కూబింగ్, కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహిస్తూ మారుమూల గ్రామాలను సందర్శించాలన్నారు. ఫెర్రీ పాయింట్స్ విజిట్ చేయాలని సూచించారు. పేకాట, గంజాయి, గుడుంబా తయారీ, పీడీఎస్ రైస్ అక్రమ రవాణా, ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయనతో ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐలు వేణుచందర్, రవీందర్, సుధాకర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న సీపీ శ్రీనివాసులు

'ఆరోగ్యంపై అవగాహన' కరదీపికల ఆవిష్కరణ

మంచిర్యాలటౌన్: ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమంపై ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో విడుదల చేసిన ఆరోగ్యంపై అవగాహన కరదీపికలను మంగళవారం జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుటుంబ సంక్షేమం, సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలు, లైంగిక వ్యాధులు, ఎయిడ్స్, కుష్టు, మలేరియా, డెంగీ తదితర వ్యాధుల నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలను కరదీపికలో పొందుపర్చినట్లు తెలిపారు. వీటి ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేలా అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలని సూచించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో ఎస్.అనిత, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కృపాబాయి, సీతారామరాజు, కాంతారావు, సూపరింటెండెంట్ విశ్వేశ్వర్‌రెడ్డి, డీపీఎం ప్రశాంతి, సుమన్, డెమో బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు.



కరదీపికను ఆవిష్కరిస్తున్న హరీశ్‌రాజ్

జర్నలిస్టుల మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

మంచిర్యాలటౌన్: ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల ప్రథమ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్ తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.

'బీసీలందరూ ఏకం కావాలి'

దండేపల్లి/మందమర్రిరూరల్: బీసీల హక్కుల సాధనకు బీసీలు అందరూ ఏకం కావాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నీలకంఠేశ్వర్‌గౌడ్ కోరారు. బీసీలందరినీ ఏకదాటిపై తీసుకొచ్చేందుకు ఈ నెల 29న మంచిర్యాల వైశ్యభవన్‌లో బీసీ చైతన్యసదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చైతన్య సదస్సుకు బీసీలందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రాజకీయ పార్టీలతో సమావేశం

కాసిపేట: ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం రెండో విడత సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని ఎంపీడీవో సత్యనారాయణసింగ్ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణకు సమావేశం నిర్వహించి అభ్యంతరాలు స్వీకరించినట్లు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

పక్కా భవనం నిర్మించాలి

దండేపల్లి: ప్రభుత్వ జూనియర్ కాలేజీకి పక్కా భవనం నిర్మించాలని ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాంప్రసాద్ డిమాండ్ చేశారు. దండేపల్లిలో మంగళవారం సంఘ నాయకులతో కలిసి మాట్లాడారు. పాలకులు మారుతున్నా కళాశాలకు పక్కా భవనం మాత్రం నిర్మించడం లేదని ఆరోపించారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పంటల సాగుపై అవగాహన

చెన్నూర్‌రూరల్: మండలంలోని ఆస్నాదలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మంగళవారం వరిలో నాణ్యతా ప్రమాణాలపై ఏవో యామిని రైతులకు అవగాహన కల్పించారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన

లక్సెట్టిపేట: కార్మికుల, రైతుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు మంగళవారం స్థానిక గాంధీచౌక్ వద్ద నిరసన వ్యక్తం చేశారు.

వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

మంచిర్యాలఅర్బన్: లయన్స్‌క్లబ్ ఆఫ్ గౌతమినగర్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎస్సీ బాలుర కళాశాల వసతిగృహంలో విద్యార్థుల సౌకర్యార్థం వాటర్ ప్యూరిఫైయర్‌ను వసతిగృహ సంక్షేమాధికారి కుమారస్వామికి అందజేశారు.

జేక శేఖర్‌కు సన్మానం

కోటపల్లి: మండలంలోని ఎదులబంధం గ్రామానికి చెందిన జేక శేఖర్ జిల్లా ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ అధ్యక్షుడిగా ఎన్నిక కాగా మంగళవారం కోటపల్లి మండలకేంద్రంలోని మాజీ ఎమ్మెల్సీ స్వగృహంలో పురాణం సతీష్‌కుమార్ జేక శేఖర్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో నాయకులు గట్టు లక్ష్మణ్‌గౌడ్, కుమ్మరి సంతోష్, పిల్లి సమ్మయ్య, గుర్రం రాజన్న, గట్టాగౌడ్, ప్రభాకర్, సల్పాల పోచన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ అందజేత

దండేపల్లి: మండలంలోని రెబ్బనపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలోని 15మంది నిరుపేద విద్యార్థులకు బిగ్‌హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్టేషనరీ సామగ్రి, దుప్పట్లు పంపిణీ చేశారు.

దుప్పట్లు పంపిణీ

నెన్నెల: మండలంలోని బోగంపల్లిలో మంగళవారం గిరిజన వృద్ధులకు బెల్లంపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు.

భీమిని: మండలంలోని పెద్దపేట గ్రామంలో వృద్ధులకు మాజీ ఎంపీపీ రాజేశ్వరి దంపతులు దుప్పట్లు పంపిణీ చేశారు.